## ముగిసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం



ముగిసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో చిన్నారులతో ఉపాధ్యాయులు

రుద్రూర్, మే 24 : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన15 రోజుల ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈనెల 10 నుంచి 24 వరకు 15 రోజుల పాటు నిర్వహించిన ఈ ఉచిత నైపుణ్య శిక్షణ అభివృద్ధి శిబిరంలో 5నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులకు వేసవిలో సమయం వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవడానికి ఇలాంటి వేదికలు పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో యోగా మాస్టర్ డాక్టర్ విశ్వనాథ్ మహాజన్, సాయిలు, రక్షితప్రభాకర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు కేవీ మోహన్, రాంసింగ్, సీఆర్పీలు పాల్గొన్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్‌తో అధిక లాభాలు

- జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్‌రావు



మాట్లాడుతున్న జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు

సారంగాపూర్, మే 24 : రైతులు పండించిన పంటలను ప్రాసెసింగ్ చేసి విక్రయిస్తే అధిక లాభాలు గడించవచ్చని జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మాధవనగర్ సొసైటీలో నిర్వహించిన అంతర్జాతీయ సహకార సంవత్సరం ఉత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని 89 సొసైటీల్లో 12 సొసైటీలను మాత్రమే రైతు ఉత్పత్తిదారుల సంస్థలు(ఎఫ్‌పీవో)గా కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయడం గర్వించదగిన విషయమన్నారు. ఈ స్కీం కింద ఎంపికైన రైతు ఉత్పత్తిదారుల ఒక్కో సంస్థకు రూ.18 లక్షలు నిధులు ప్రభుత్వం మేనేజ్‌మెంట్ ఖర్చుల కింద మంజూరు చేస్తుందని చెప్పారు. అదేవిధంగా మరో రూ.15 లక్షల నిధులు కూడా వస్తాయన్నారు. పండించిన పంట లేదా కూరగాయలు, పండ్ల ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి దళారులకు విక్రయించకుండా నేరుగా రైతులకు అమ్మినట్లయితే ఆశించిన ఆదాయం పొందవచ్చని వివరించారు. సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు వివిధ వ్యాపార యూనిట్లను స్థాపించుకునేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రర్లు పోశన్న, సరస్వతి, సొసైటీ చైర్మన్ దాసరి నాగేశ్వర్‌రావు, సీఈవో వంశీకృష్ణ, మాజీ సొసైటీ చైర్మన్ ప్రమోద్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త అంత్యక్రియల్లో పాల్గొన్న జగన్



అంత్యక్రియల్లో పాల్గొన్న బాజిరెడ్డి జగన్

జక్రాన్‌పల్లి, మే 24 : జక్రాన్‌పల్లి తండా సమీపంలో శుక్రవారం సాయంత్రం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో జక్రాన్‌పల్లి తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బానోవత్ శ్రీను మృతి చెందగా శనివారం నిర్వహించిన అంత్యక్రియల్లో ధర్పల్లి మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ జిల్లా యువనాయకుడు బాజిరెడ్డి జగన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నట్ట భోజన్న, మాజీ ఎంపీపీలు కుంచాల రాజు, దీకొండ శ్రీనివాస్, బీఆర్ఎస్వి జిల్లా నాయకుడు చింత మహేశ్, మాజీ సర్పంచ్‌లు మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్ శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్నిచ్చారు. తండాలో పార్టీ కోసం చురుగ్గా పని చేసే వ్యక్తిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం

డిచ్‌పల్లి, మే 24 : క్రిస్టియన్ మెడికల్ కళాశాల అండ్ దవాఖాన డిచ్‌పల్లి వారి ఆధ్వర్యంలో ఐఎంఏ నిజామాబాద్ వారి సహకారంతో శనివారం ఉదయం మండలంలోని మెంట్రాజ్‌పల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ షణ్ముగమ్ మహాలింగం హాజరై మాట్లాడుతూ కళాశాల వైద్యులు, ఐఎంఏ సహకారంతో డెంగీ, మలేరియా సీజనల్ వ్యాధులు విజృంభించే సమయంలో దృఢ సంకల్పంతో గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. కళాశాల డైరెక్టర్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అజ్జ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, త్వరలో క్రిస్టియన్ మెడికల్ కళాశాల, దవాఖాన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని, చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్, పాండు, మోతీలాల్, ప్రతిభ, శిల్ప, వికాస్, సు ప్రజ, హనీశ్, శ్రీధర్, విశాల్, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటల సాగులో మెళకువలు పాటిస్తే అధిక దిగుబడి



గుండారం రైతు సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ అంజయ్య

సారంగాపూర్, మే 24 : రైతులందరూ పంట సాగులో మెళకువలు పాటించినట్లయితే ఆశించిన దిగుబడి సాధించవచ్చని రుద్రూర్ పరిశోధన స్థానం ఇన్‌చార్జి అధిపతి, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ అంజయ్య అన్నారు. మండలంలోని గుండారం గ్రామ రైతువేదిక భవన్‌లో ఏర్పాటు చేసిన మండల స్థాయి రైతు అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు ఎప్పుడూ కూడా ఒకే విధమైన పంటలు పండించకుండా అప్పుడప్పుడు పంట మార్పిడికి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. పంట మార్పిడితో భూమి సారవంతంగా మారడంతో పాటు సుస్థిరమైన ఆదాయాన్ని పొందే అవకాశముంటుందని వివరించారు. పంట సాగు మెళకువలను ప్రతి రైతు పాటించినట్లయితే పెట్టుబడి ఖర్చులు తగ్గడమే కాకుండా అధిక దిగుబడి సాధించవచ్చని చెప్పారు. సాగులో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించాలని సూచించారు. భూసార పరీక్షలు చేసుకుని వచ్చిన ఫలితాల ఆధారంగా ఎరువులు వేయాల్సిన ప్రాముఖ్యతను గుర్తించాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫుడ్ టెక్నాలజీ శాస్త్రవేత్త అమల, మండల వ్యవసాయాధికారి హీరాజాదవ్, ఏఈవో స్వాతిలత, రాకేశ్, రైతులు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షల్లో ఒకరి డిబార్

డిచ్‌పల్లి, మే 24 : టీయూ పరిధిలోని డిగ్రీ – సీబీసీఎస్–బీఏ/బీకాం/బీఎస్సీ/బీబీఏ/బీసీఏ 2వ, 4వ, 6వ సెమిస్టర్ రెగ్యులర్, 1వ, 3వ, 5వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ (2020 నుంచి 2024 బ్యాచ్‌లకు) పరీక్షలు ఎనిమిదో రోజు పూర్తయ్యాయి. ఉదయం జరిగిన పరీక్షలకు 6,465 మంది విద్యార్థులకు 6,072 మంది హాజరయ్యారు. 393 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 7,017 మంది విద్యార్థులకు 6,407 మంది హాజరయ్యారు. 609 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోధన్‌లో ఒకరు డిబార్ అయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

## సైబర్ నేరాలపై ఉపాధ్యాయులకు శిక్షణ



ఉపాధ్యాయులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

రుద్రూర్, మే 24 : రుద్రూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి మౌలిక భాషా గణిత సామర్థ్యాలపై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో ఉపాధ్యాయులకు శనివారం సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఎంఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఎస్సై సాయన్న సిబ్బందితో కలిసి సైబర్ నేరాలపై, షీటీంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఇస్లాంపుర కాలనీలో నీటి ఎద్దడి



నీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు

డిచ్‌పల్లి, మే 24 : మండలంలోని ఘన్‌పూర్ పరిధిలోని ఇస్లాంపుర కాలనీలో నీటి ఎద్దడి ఉన్నదని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. రోజూ ట్యాంకర్లు పంపించాలని కోరుతున్నారు. కొందరి ఇండ్లకు మాత్రమే నీటి సరఫరా అవుతున్నదని, చివరి గల్లీ వారికి తగినంతగా నీరు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదనంగా ట్యాంకర్లను ఏర్పాటు చేసి నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. గతంలో కూడా నీటి ఎద్దడి ఉన్న విషయాన్ని సిబ్బందికి చెప్పామని తెలిపారు.

**మోటార్లు పెట్టి ఇతరులకు ఇబ్బంది చేస్తున్నారు**

ఇస్లాంపుర కాలనీలో నీటి ఇటీవల ఆకస్మికంగా తనిఖీ చేయగా ఒకరు మోటారుతో పట్టుబడగా హెచ్చరించాం. మోటర్లతో చివరి ఇండ్లకు నీళ్లు రాకుంటే ట్యాంకర్‌ను పంపి నీటిని సరఫరా చేస్తున్నాం. మరోసారి తనిఖీలో మోటర్లు పెట్టిన వారు పట్టుబడితే చర్యలు తీసుకుంటాం. ఏ కాలనీలో లేని విధంగా ఇస్లాంపుర కాలనీకి రోజూ రెండు లక్ష ల 20 వేల లీటర్ల తాగునీటిని (రెండు సమయాల్లో) అందిస్తున్నాం.

–రమేశ్, గ్రామ కార్యదర్శి

## ఎరువులు అందుబాటులో ఉంచాలి



సిరికొండలో సొసైటీ గోదాంలో ఎరువుల నిల్వను తనిఖీ చేస్తున్న అధికారులు

సిరికొండ, మే 24 : రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని తహసీల్దార్ రవీందర్‌రావు అన్నారు. శనివారం మండల వ్యవసాయాధికారి నర్సయ్యతో కలిసి సిరికొండ సొసైటీలో ఎరువుల గోదామును పరిశీలించారు. స్టాక్ రిజిష్టర్లను తనిఖీ చేశారు. అవసరం ఉన్న ఎరువులను ఎప్పటికప్పుడు తెప్పించుకోవాలని సొసైటీ సిబ్బందికి సూచించారు.

## 'వరల్డ్ స్కిజోఫ్రెనియా డే'పై అవగాహన



కరపత్రాలు విడుదల చేస్తున్న న్యూరోసైకియాట్రిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ విశాల్ వైద్యులు నవీన్, భవనీ ప్రసాద్, జీవన్‌రావు

ఖలీల్‌వాడి, మే 24: వరల్డ్ స్కిజోఫ్రెనియా డే సందర్భంగా ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ తెలంగాణ స్టేట్ బ్రాంచ్, జిల్లా కేంద్రంలోని విశాల్ న్యూరోసైకియాట్రిక్ హాస్పిటల్ సంయుక్తంగా ప్రజల్లో మానసిక ఆరోగ్యంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ న్యూరోసైక్రియాటిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ విశాల్ ఆకుల పాల్గొని మాట్లాడారు. స్కిజోఫ్రెనియా లక్షణాలు, చికిత్స విధానాలు, ప్రారంభ దశలో గుర్తింపు ప్రాముఖ్యతను వివరించారు. స్కిజోఫ్రెనియాకు సంబంధించిన అపోహలను వైద్యులు నవీన్, భవనీ ప్రసాద్, జీవన్‌రావు నివృత్తి చేశారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు.

## శిక్షణ అనుభవాలతో విద్యాబోధన చేయాలి

- బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



ఉపాధ్యాయ శిక్షణ ముగింపు కార్యక్రమంలో సూచనలు చేస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో



-కమ్మర్‌పల్లిలో ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో

బోధన్/ బోధన్ రూరల్/ మోర్తాడ్/వర్ని, మే 24 : ఉపాధ్యాయులు శిక్షణ ద్వారా పొందిన అనుభవంతో విద్యార్థులకు విద్యాబోధన చేసి, వారిలోని ప్రతిభను బయటికి తీయాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. ఆచన్‌పల్లిలో ఉన్న ఇందూర్ బీఈడీ కళాశాలలో ఐదురోజులుగా కొనసాగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. అందరూ సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఎంఈవో నాగయ్య మాట్లాడుతూ.. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం విద్యాబోధన చేయాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జూన్ 6న బడిబాట కార్యక్రమం నిర్వహించి.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఆర్పీలు వెంకటేశ్వర్లు, హన్మాండ్లు, రిసోర్స్ పర్సన్లు సంజీవ్, శ్రీకాంత్, శ్రీహరి రెడ్డి, శ్రీధర్, పీరాజీ, సీఆర్పీలు విజయ్, దేవానంద్, రేఖ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాలూరా మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన ఉపాధ్యాయుల శిక్షణ శనివారంతో ముగిసింది. బెస్ట్ పార్టీసిపెంట్లుగా అశోక్, గగన్, అరుణ్ కుమార్,ఆర్పీలు శ్రీదేవి, కృష్ణారెడ్డి, సాయిలు, మెర్లిన్‌ను గుర్తించి, ఎంఈవో రాజీ మంజూషా సన్మానించారు. కార్యక్రమంలో సీఆర్పీలు స్వర్ణ, వనజ, ఎస్జీటీలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి, మోర్తాడ్‌లో శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఎంఈవోలు ఆంధ్రయ్య, సమ్మిరెడ్డి హాజరై మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా బోధన చేపట్టాలని, ఉపాధ్యాయుల్లో బోధనా నైపుణ్యాలను పెంచాలనే ఉద్దేశంతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, రిసోర్సుపర్సన్లు పాల్గొన్నారు.

వర్ని మండలంలోని ఎస్ఎన్‌పురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 5 రోజుల నుంచి ఎస్జీటీలకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ ఇచ్చామని ఎంఈవో డి.సాయన్న అన్నారు. ఈ శిక్షణలో మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల నుంచి మొత్తం 57 మంది శిక్షణ తీసుకున్నారన్నారు. విద్యాప్రమాణాలు పెంపొందించుటకు జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన మండల రిసోర్స్ పర్సన్స్ సంతోష్, రాజ్‌కమల్, రఘుపతి, స్వప్న, గంగరాజు, శివాణి, స్పందన, మీనా తదితరులు శిక్షణ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.

## ఆర్మూర్‌లో న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు




మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి

ఆర్మూర్‌టౌన్, మే 24: పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో శనివారం న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి హాజరై మాట్లాడారు. న్యాయ విజ్ఞాన చైతన్య కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



మిర్దాపల్లిలో రికార్డులు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రమేశ్

ఆర్మూర్‌టౌన్, మే 24 : మండలంలోని మిర్దాపల్లి గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రమేశ్ శనివారం సందర్శించారు. రిజిష్టర్లను తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సమయపాలన కచ్చితంగా పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారులకు కొనసాగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**PASSPORT LOST**

★I, Dhandugula Srinivas S/o. Dhandugula Venkanna R/o. H.No.4-56, Vill:Vaddiyat, Mdl: Morthad, Dist. Nizamabad. T.G. నా పాస్‌పోర్ట్ నెం. K9730932 Date of Issue 19-08-2013 Date of Expiry 18-08-2023 Place of Issue: Riyad గలది. తేది: 01-04-2025 రోజున వడ్యాట్ నుండి ఆర్మూర్ బస్టాండ్‌కు బైక్‌పై వెళ్ళుతుండగా పడిపోయినది. ఎవరికైన దొరికినచో సం:9948317990
NTZ-338663

**CHANGE OF NAME**

★I, VANITHA BELDE (Old name) D/o. ANJANEYULU have changed my name as JONNALA VANITHA (New name) W/o. JONNALA POORNA PRASAD. R/o. H.No.4-87, Vill. & Mdl. Kammarpally, Dist. Nizamabad. T.G.
NTZ-338662

**WANTED**

★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

**LONG TERM COACHING**

★BiPC-NEET & MPC-IIT Longterm Coaching Starts Immediately, Sri Chaitanya Jr. College, Hyderabad Contact K. Askoh Reddy, AO-9441884705
NTK-0000

**FINANCE**

★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై విచారణ జరిపించాలి

- అనర్హులకు ఇండ్ల రుణాలు మంజూరు చేశారని ఆరోపణ
- సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన నర్సాపూర్ గ్రామస్తులు



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నర్సాపూర్ గ్రామస్తులు

శక్కర్‌నగర్, మే 24 : బోధన్ మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల రుణాల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ బోధన్ మున్సిపల్ పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన పలువురు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు శనివారం ఫిర్యాదు చేశారు. నిబంధనలు తుంగలోకి తొక్కి, అనర్హులను ఎంపిక చేశారని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి, అర్హులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ ఎస్టీ సెల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్ జాదవ్ నాయక్‌తో పాటు మైనార్టీ నాయకులు ఉస్మాన్, ఖుద్దూస్, గజపాక సాగర్‌తో పాటు పలువురు వినతిపత్రంలో పేర్కొన్నారు. తమ కాలనీలో అనర్హులు, ఒకే ఇంట్లో ఇద్దరిని లబ్ధిదారులుగా ఎంపిక చేశారని ఆరోపించారు. బోధన్ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఉదయ్ కిరణ్, కనకయ్య, విజ్జు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలి

ధర్పల్లి, మే 24 : గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలని ఇన్‌చార్జి ఎంపీడీవో, ఏపీవో రాజేశ్ శనివారం కార్యదర్శులకు సూచించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున గ్రామాల్లో తాగునీటి వ్యవస్థ కలుషితం కాకుండా చూసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కింద మొక్కలు నాటేందుకు అన్ని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

## బోధన్ డివిజన్‌లో మోస్తరు వర్షపాతం నమోదు

శక్కర్‌నగర్/మాక్లూర్, మే 24 : బోధన్ డివిజన్‌లో ఈనెల 24 ఉదయం వరకు మండలాల వారీగా కురిసిన వర్షపాతం వివరాలను ఏఎస్‌వో లక్ష్మారెడ్డి శనివారం వెల్లడించారు. రెంజల్ మండలంలో 28.6 మిల్లీమీటర్లు, కోటగిరి మండలంలో 15.2 మి.మీ, బోధన్ మండలంలో 22.6 మి.మీ, వర్ని మండలంలో 13 మి.మీ, మోస్రా మండలంలో 14.4 మి. మీ, ఎడపల్లి మండలంలో 31 మి.మీ, రుద్రూర్ మండలంలో 26.6 మి.మీ, చందూర్ మండలంలో 20 మి.మీ వర్షపాతం నమోదైనట్లు వివరించారు. మాక్లూర్ మండలంలో శనివారం 14.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌వో భూపాల్ తెలిపారు. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు వర్షం కురిసిందని పేర్కొన్నారు. మూడు రోజులుగా మండలంలో మోస్తరు వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. రైతులు అరబోసిన ధాన్యంతో పాటు ధాన్యం బస్తాలు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ



లక్కాంపూర్‌లో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేస్తున్న నాయకులు

చందూర్, మే 24 : మండలంలోని లక్మాపూర్ గ్రామంలో గ్రామ కార్యదర్శి నరేందర్, మాజీ సర్పంచ్ బొడ్డోల్ల సత్యనారాయణ గ్రామస్తులతో కలిసి శనివారం ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు దేవీసింగ్, హైమద్ , చింతం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## చినుకుపడితే చిత్తడే.. సాటాపూర్ సంతలో తప్పని తిప్పలు..

రెంజల్, మే 24 : మండలంలోని సాటాపూర్ గ్రామంలో ప్రతి శనివారం నిర్వహించే వారాంతపు సంత కురుస్తున్న వర్షాలకు బురదమయమైంది. సంతలో కూరగాయ లు కొనుగోలు చేసేందుకు వచ్చే వివిధ గ్రామాల ప్రజలు ఇ బ్బందులు ఎదుర్కొన్నారు. చిన్న పాటి వర్షానికే వ్యాపారులు ఏర్పాటుచేసిన దుకాణాల ముందు బురద నిలిచింది. దీంతో కొనుగోలు దారులు తమ చెప్పులను చేతిలో పట్టుకొని సంతో కొనుగోళ్లు చేశారు.



బురదమయమైన సాటాపూర్ సంత